తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
10 జూన్ 2026
పేజీలు : 8
Follow :

## జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై మంత్రి పొంగులేటి హామీ

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 9 (జనంసాక్షి)**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 % ఫీజు రాయితీ కల్పించాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వినతిపత్రం సమర్పించింది. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, డీఈవోలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాన్ని కలెక్టర్ కు పంపాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు, మధ్యతరగతి వర్గానికి చెందినవారని, చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రంలో పేర్కొంది. అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు కాబట్టి వారిని అవకాశం ఉన్న మేరకు ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు సామాన్యునికి అందుబాటులో లేవని అన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు తమ పిల్లలను చదివించుకోవటం



భారం అవుతోందని పేర్కొన్నారు . ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో సెక్షన్ కు నలుగురు చొప్పున పేద విద్యార్థులకు ఉచిత బోధనాభ్యాస అవకాశం కల్పించాలనే నిబంధన ఉన్నా ఏ ఒక్కచోటా ఇదీ సక్రమంగా అమలు అవుతున్న దాఖలాలు లేవన్నారు. పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన జర్నలిస్టుల పిల్లల విషయంలోనైనా ఇదీ అమలయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు పాఠశాల, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా... సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వం తరపున ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడంతో ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు జారీ చేయిస్తానని మంత్రి స్పష్టతనిచ్చారు. మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాష, యాకేష్, గణేష్, పెంద్ర అంజయ్య, కొమిరె నాగేశ్వరరావు, అర్షద్, ఫయాజ్, యాకూబ్ పాష, శరత్, యూసుఫ్, యాస లక్ష్మారెడ్డి, డి. రవికుమార్, కొరకొప్పుల రాంబాబు, కరణబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఘటనపై మాజీ ఎంపీ నామ ఆగ్రహం

### నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్

**ఖమ్మం జూన్ 9 (జనంసాక్షి)**



ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటనపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై అత్యాచారం చేసి భవనం పై నుంచి తోసేయడం అమానుషమని ఖండించారు. చిన్నారులపై ఇలాంటి పైశాచిక దాడులు సభ్యసమాజం తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి అత్యంత కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నేరస్తుల గుండెల్లో భయం పుట్టేలా ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.



## విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యాలు **మిగతా 2లో**

## బడిబాటలో 20శాతం అదనపు నమోదు సాధించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వార్తా లోపలి పేజీలో





## ఒకపక్క పెంచుతూ.. మరోపక్క తుంచుతూ..

- హై వోల్టేజ్ విద్యుత్ లైన్ల కింద హరితహారం
- ప్రజాధనం మట్టిపాలు

**పెనుబల్లి జూన్ 9 (జనంసాక్షి)**
హరితహారం పథకం కింద పెంచే మొక్కల భవిష్యత్తు అపహాస్యంగా మారింది. ముందు చూపు లేకుండా మొక్కలు నాటితే ఫలితాలు ఎలా ఉంటాయో పెనుబల్లి పరిసర ప్రాంతాల్లో నాటిన మొక్కల్ని చూస్తే అర్థమవుతోంది.మొక్క పెరిగి వృక్షంగా మారే లోపే వాటికి నూరేళ్లు నిండుతున్నాయి.మొక్కలు నాటడానికి సరైన ప్రదేశాలను ఎంచుకోక పోవడమే ఇందుకు కారణం.కొన్ని వందల మొక్కలు నామరూపాల్లేకుండా కనుమరుగవుతున్నాయి.కొన్నింటిని పెరిగాక ఇతర శాఖల అధికారులే నరకాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రధానంగా హై ఓల్టేజి విద్యుత్తు లైన్ల కింద నాటిన మొక్కలను తొలగించక తప్పడం లేదు.హరితహారం కింద నాటే మొక్కల్ని చూస్తుంటే ప్రజా ధనం ఏ స్థాయిలో వృధా అవుతుందో అర్థం చేసుకోవచ్చు.

## ప్రజా పాలన ప్రభుత్వంతోనే అభివృద్ధి

- ○కేటీఆర్ దొంగ సోషల్ మీడియా తో ప్రభుత్వంపై నిందలు
- ○ప్రజలు బీఆర్ఎస్ పార్టీని నమ్మరు

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**యాదాద్రి కరస్పాండెంట్ జూన్ 8 (జనం సాక్షి)**
ప్రజా పాలన ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం భువనగిరిలో ఐదు కోట్లతో విద్యుత్ సర్కిల్ కార్యాలయాన్ని, వంకమామిడిలో 33/11 కెవి సబ్ స్టేషన్ ను, ఆలేరులో రెండున్నరకోట్లతో గోడౌన్ మొత్తం 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో నియోజకవర్గంలోని నరసాపురం, ధోతిగూడెం, వంకమామిడి, వనపర్తి, చిన్నరావులపల్లి, జైనపల్లిలో సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని వలిగొండలో 132/ 33 కెవి ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో కలిసి యాదగిరిగుట్ట నుండి తిమ్మాపురం, బస్సవాపురం, భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి మండలాల్లో పాదయాత్ర చేశామని నాటి కష్టంతో నేడు ప్రజా పాలన సాధ్యమైందని అన్నారు. కేటీఆర్ దొంగ సోషల్ మీడియాతో ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని, ప్రజలు డిపాజిట్లు రాకుం డా ఓడించిన వారు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తూ ప్రయత్నిస్తున్నారని ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరి నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి బునాదిగాని, బొల్లేపల్లి, భీమలింగం కాలువల కోసం 480 ఇస్తే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంజూరు చేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరోసారి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

పెంపొందించడానికి ఉపాధ్యాయులు చేయాల్సినటువంటి కార్యక్రమాల గురించి మంగళవారం ఇంగ్లీషు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆంగ్ల ఉపాధ్యాయుల యొక్క సూచనలను పరిగణలోకి తీసుకొని జిల్లా కలెక్టర్ విద్యార్థుల వారి స్థాయికి తగినటువంటి పుస్తకాలను చదవటం రాయటం అనే నైపుణ్యాలని తప్పకుండా పొందాలని సూచించారు. దీని కోసం 60 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఉపాధ్యాయుడు ఆయా తరగతిలోని విద్యార్థుల అందరి చేత పాఠాలని చదివించడం, రాయించడం చేయించాలని అన్నారు. మొదటి 30 రోజులు పఠన నైపుణ్యాలను పెంపొందించాలని, ఆ తర్వాత 30 రోజులు లేఖన నైపుణ్యాలని పెంపొందించాలని సూచించారు. ప్రతి నెల జరిగే కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ పెంచడానికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆన్ లైన్ కోర్సులు చేయడానికి ఆసక్తి ఉన్నటువంటి ఉపాధ్యాయులకు అవకాశాలను కల్పిస్తామని, జాలి గ్రామర్ వంటి శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి గదిలోని పిల్లలందరి చేత చదవడం, రాయడం అనేది తప్పనిసరిగా చేయాలని దీనికి ఆధారాలు కూడా ఉండాలని అన్నారు. దీనికోసం ఉపాధ్యాయులంతా కృషి చేయాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులంతా చక్కగా చదవడం రాయడం నేర్చుకుంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ హరికృష్ణ, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు సుధీర్ రెడ్డి, పబ్బతి వెంకటేశ్వర్లు, గురుచరణ్, పఠాన్ ఖాన్, పద్మశ్రీ, అరుంధతి, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజాభివృద్ధికి విద్యా వ్యవస్థ మూలం

### నూతన రీతులతో బోధిస్తూ యువతరాన్ని మేల్కొల్పాలి

### ఇంటర్ విద్యా సమీక్ష సమావేశంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సమాజం గాడి తప్పకుండా అభివృద్ధి దిశలో పయనించాలంటే దానికి విద్య వ్యవస్థ మూలమని, అలాంటి విద్యా వ్యవస్థ ఉపాధ్యాయులు, ఆధ్యాపకుల చేతిలో ఒక ఆయుధం లాగా ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధ్యాపకులు పాత పద్ధతిలో కాకుండా నూతన రీతులలో యువతను మేల్కొల్పి, పిల్లలు ఆకట్టుకునేలా పాఠాలు బోధించి వారిని ఉన్నత స్థితిలో నిలపాలని సూచించారు. ఒక తరం నుంచి మరో తరానికి మార్పు అనేది అది ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని గుర్తు చేశారు. విద్యార్థుల జీవితాలను రూపకల్పన చేసే అదృష్టం ఉపాధ్యాయ లోకానికి ఉంటుందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు అభ్యసిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులు ప్రతి ఒక్కరు సంకల్పంతో పని చేయాలని సూచించారు. విద్యార్థులకు ఏఐ, ఆన్ లైన్ కోర్సులు, ఫిజిక్స్ వాలా తదితర ఇన్నోవేషన్ విధానంలో బోధన ఉండాలన్నారు. ఇంటర్ లో ఫలితాలు తగ్గిన దాని గురించి కాకుండా భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికతో ముందుకు సాగుతారనేది ఆలోచించాలని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సంకల్పంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ కళాశాల కంటే ప్రభుత్వ కళాశాల్లోనే అధ్యాపకులకు, విద్యార్థులకు ఎక్కువ నైపుణ్యం ఉంటుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందని అన్నారు. ఆయా కళాశాల వారీగా గత సంవత్సరం ఫలితాలపై అధ్యాపకులతో చర్చించి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. డిఐఈఓ బి.సులోచన రాణి మాట్లాడుతూ గత సంవత్సరం మొదటి సంవత్సరంలో 60.54 శాతం, ద్వితీయ సంవత్సరంలో 66.83 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు వివరించారు. ఈ విద్యా సంవత్సరం మరింత ఉన్నతమైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్ పి.యాదయ్య, రాజమోహన్, వెంకటరమణ రెడ్డి, విజయ నాయక్, హరిప్రసాద్, గీతాబాయి, మృత్యుంజయ, వెంకటరమణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా బత్తిని సహదేవ్

**వలిగొండ, జున్ 9 (జనంసాక్షి):** వలిగొండ మండల అధ్యక్షులుగా బత్తిని సహదేవ్ గౌడ్ నియమితులయ్యారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ఇతర నాయకులకు ఆయనే కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటు లో ఉంటూ, పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేస్తానని సహదేవ్ పేర్కొన్నారు. ఆయన నియామకం పట్ల పార్టీ సీన్లు వర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# బడిబాటలో 20శాతం అదనపు నమోదు సాధించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు పలు కీలక అంశాల పై చర్చించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థుల నమోదును కనీసం 20 శాతం పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో జీరో ఎన్రోల్మెంట్ విద్యార్థులు లేని కారణంగా మూతపడిన పాఠశాలలను గుర్తించి, ఈ విద్యా సంవత్సరం నుండి వాటిని పునర్ ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాకు కొత్తగా మంజూరైన 91 పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇన్ స్ట్రక్టర్లను, ఆయాలను త్వరితగతిన నియమించాలన్నారు. విస్తృత ప్రచారం నిర్వహించి ఈ కేంద్రాలలో చిన్నారులను పెద్ద సంఖ్యలో చేర్పించడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ర్యాంపులు, వెస్ట్రన్ టాయిలెట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు ఇప్పటికే మంజూరైన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, కంప్యూటర్లు నిరంతరం పని చేసే స్థితిలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని పాఠశాలల వివరాలతో తక్షణమే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరిచి, డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రాధాన్యత అని అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి బడిబాటను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు హరికృష్ణ, సూర్యనారాయణ, రేణుక దేవి, పూలన్, వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా అరెస్ట్, 1.5 కేజీల గంజాయి స్వాధీనం - సీఐ చరమంద రాజు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాపై పోలీసులు దాడి నిర్వహించి ఆరుగురు నిందితులను అరెస్టు చేశామని సీఐ చరమందరాజు అన్నారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో సీఐ చరమంద రాజు మాట్లాడుతూ హుజూర్నగర్ పట్టణ శివారులోని రామస్వామి గుట్ట వద్ద కొందరు వ్యక్తులు గంజాయిని స్వీకరించి, ఇతరులకు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్సై చలిగంటి నరేష్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితుల వద్ద నుంచి సుమారు 1.5 కిలోల గంజాయి, ఒక స్కూటీ, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. హుజూర్ నగర్ పట్టణాన్ని చెందిన కొప్పుల శ్రీకాంత్ గత నాలుగు సంవత్సరాలు నుండి గంజాయి తెప్పించి విక్రయిస్తున్నట్లు తెలిపారు. అతనిపై రెండు గజాయి కేసులు, రెండు దొంగతనం కేసులలో కూడా ఉన్నాడు, కొప్పుల శ్రీకాంత్ తన స్నేహితులైనటువంటి ఖానాపురం గ్రామం ముదిగొండ మండలం, ఖమ్మం



జిల్లాకు చెందినటువంటి కాసాని సాయికృష్ణ, ఖమ్మం పట్టణానికి చెందిన దూరు సందీప్ అను వారికి గంజాయిని విక్రయిస్తున్నాడు. శ్రీకాంత్ అరకు నుండి గంజాయిని తెప్పించి ఖమ్మంలో అతని స్నేహితులకు అమ్మి, మిగిలిన దానిని తీసుకుని వచ్చి హుజూర్ నగర్ పట్టణంలో డేరంగుల వాసు, గంగాధరి అభిరామ్, సాతి అరవింద్ సింగ్ లకు విక్రయించడానికి రాగా అందరూ ఒకే స్థలం వద్ద ఉండగా ఎస్ఐ వారిని పట్టుబడి చేసి కేసు నమోదు చేశారు. అదేవిదంగా కాసాని సాయికృష్ణ, దూరు సందీప్ అను ఇద్దరు శ్రీకంఠ్ వద్ద కొన్న గంజాయిని వారు ఇతరులకు అమ్మి శ్రీకాంత్ వలె అధికంగా డబ్బులు సంపాదిస్తున్నారు. శ్రీకాంత్ కు గంజాయి సప్లై చేసినటువంటి వ్యక్తి అరకు చెందిన మోహన్, హుజూర్ నగర్ టౌన్ కు చెందినటువంటి మరొక వ్యక్తి కొప్పుల శ్రీకాంత్ నుండి గంజాయి కొన్న వ్యక్తి పరారీలో ఉన్నారు. నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ ఎదుట హాజరు పరచడం జరిగిందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెనాన్ వర్క్‌షాప్‌లో మెరిసిన మస్కు గిరి ప్రతిభ

### నల్లగొండ జిల్లా బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న చింతపల్లి యువకుడు

**నల్లగొండ, జూన్ 8 (జనం సాక్షి )**
ఫోటోగ్రఫీ రంగంలో తనదైన ముద్ర వేస్తూ ఎన్నో ప్రత్యేక సందర్భాలను కెమెరాలో బంధించి గుర్తింపు పొందిన చింతపల్లి మండలం మాల్ గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ మస్కు గిరి మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. కెనాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్ సందర్భంగా జరిగిన నల్లగొండ జిల్లా బెస్ట్ ఫోటో ౘ వీడియోగ్రాఫర్స్ అవార్డుల కార్యక్రమంలో "బెస్ట్ ఫోటో గ్రాఫర్" అవార్డును అందుకుని జిల్లా స్థాయిలో తన ప్రతిభను చాటుకున్నారు. ఫోటోగ్రఫీపై చిన్ననాటి నుంచే ఆసక్తి పెంచుకున్న మస్కు గిరి, తన సృజనాత్మక దృక్పథం, నాణ్యమైన చిత్రీకరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టుతో అనేక మంది అభిమానులను సంపాదించుకున్నారు. వివాహ వేడుకలు, సామాజిక కార్యక్రమాలు, సాంస్కృతిక ఉత్సవాలు, ప్రకృతి అందాలను కళాత్మకంగా చిత్రీకరిస్తూ మంచి గుర్తింపు పొందారు. ఈ అవార్డు తన వ్యక్తిగత విజయమే కాకుండా తనను నమ్మి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరి విజయమని మస్కు గిరి పేర్కొన్నారు. తన ఎదుగుదలకు మార్గనిర్దేశం చేసిన గురువులకు, ఎప్పటి కప్పుడు ప్రోత్సహించిన ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, సహచర ఫోటోగ్రాఫర్ల కు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మస్కు గిరి సాధించిన ఈ గౌరవం మాల్ గ్రామంతో పాటు చింతపల్లి మండలానికి కూడా గర్వకారణమని స్థానిక





ప్రజాప్రతినిధులు, ఫోటోగ్రఫీ రంగ ప్రముఖులు, మిత్రులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని జిల్లాకు మరిన్ని పురస్కారాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# భూ పంపిణీ ద్వారానే ఆర్థిక, సామాజిక సమానత్వం వస్తుంది

## మోడీ తీసుకొచ్చిన విబి - జి రామ్ జి చట్టాన్ని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయవద్దు

### వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: చర్చ వేదికలో పాల్గొన్న వక్తల పిలుపు





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (జనంసాక్షి):** భూ పంపిణీ ద్వారానే ఆర్థిక, సామాజిక సమానత్వం వస్తుందని ప్రభుత్వ మిగులు భూముల సాధనకై , భూస్వాములు , గ్రామాల్లోని నయా దనికులు ఆక్రమించుకుంటున్న, పోగు చేసుకుంటున్నా భూములను పేదలకు చెందిన నాడే గ్రామాలలో అన్ని రకాల మార్పులు వస్తాయని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మాజీ నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, పిఎంసి జిల్లా కన్వీనర్ సురుపంగ శివలింగం తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో ఈనెల 20, 21 22 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " వ్యవసాయ కార్మికులు – పాలకుల వైఖరి " పై "చర్చా వేదిక " ను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన నేటికీ లక్షలాదిమంది ప్రజలు సెంటు భూమికి నోచుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఉన్నోడు మరింత ధనికుడిగా పేదోడు మరింత పేదవాడిగా పాలకుల విధానాల వల్ల మారుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షల ఎకరాల ప్రభుత్వ భూములతో పాటు , వివిధ పేర్లతో మళ్లీ భూస్వాములు, నయా ధనికులు వందలాది ఎకరాల ఆక్రమించుకుంటున్నారని, పోగు చేసుకుంటున్నారని విమర్శించారు. ఆ భూములను పేదలకు పంచి నాడే ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోయి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. సొంత భూమి ఉంటే ఆ కుటుంబం ఆ భూమి ఆధారంగా వివిధ అనుబంధ రంగాల ద్వారా కుటుంబాన్ని పోషించుకుంటారని తెలిపారు. భూమి ఒక శాశ్వత ఆర్థిక రక్షణ ఇస్తుందని తెలిపారు. భూ సామ్య వ్యవస్థలో జరిగే శ్రమ దోపిడీ, అనిచివేతలను అరికట్టడానికి భూమి ఉపయోగపడుతుందని భూమి కోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వము తీసుకొచ్చిన విబి – జిరాంజీ చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకోవాలని, పాత చట్టమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సూచించారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదల పక్షాన, వ్యవసాయ కూలీల పక్షాన, ఉపాధి హామీ కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూ అనేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పిస్ జిల్లా కార్యదర్శి భాస్కర్ నాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి , గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి , గుంటోజి శ్రీనివాస్ చారి, సహాయ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు కిషన్ , దొడ్డి బిక్షపతి , బోయ యాదయ్య , వల్లంబట్ల శ్రీనివాసరావు , కొండపురం యాదగిరి , మానే సాలయ్య , చింతకాయల నర్సింహ, అందెల జ్యోతి, చెక్కిళ్ల ఉపేంద్ర , గ్యార అండాలు , చింతల సుదర్శన్ , యాట బాలరాజు, కందుల హనుమంతు , మేడి ముకుందం, గాజుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి పొదుపే రేపటి మన భవిష్యత్తు

## ఘనంగా జల సంచాయి- జన్ భాగిదారి అవగాహన కార్యక్రమం:ఎంపీడీవో జి. వంశీధర్



**మాడుగులపల్లి, జూన్ 09 (జనంసాక్షి):** నీటి పొదుపే రేపటి మన భవిష్యత్తు భూమిని, నీటిని బ్రతికిద్దాం - భావితరాలకు బ్రతుకునిద్దాం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపు చేయాలని మాడుగులపల్లి ఎంపీడీవో జి. వంశీధర్ పిలుపునిచ్చారు మండల పరిధిలోని తోపుచర్ల, బొమ్మకల్ గ్రామ పంచాయతీలలో మంగళవారం జల సంచాయి– జన్ భాగిదారి కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో నీటి పొదుపుపై అవేర్‌నెస్ (అవగాహన) కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వంశీధర్ మాట్లాడుతూ గ్రామాలల్లో నీటి నిలువలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి, పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడాలి అనే విషయాలపై ప్రజలకు వివరించారు పొదుపు సంఘాల మహిళలు డబ్బులను పొదుపు చేసినట్లే, ప్రతి కుటుంబ సభ్యులు తమ ఇంటి పరిసరాలలో నీళ్లను పొదుపు చేయాలన్నారు పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని, భావితరాలకు మంచి భవిష్యత్తును అందించడం కోసం గ్రామ పంచాయతీలలో ప్రతి ఇంటికీ తప్పనిసరిగా ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో భాగంగా వేముల పుష్పనేతృత్వంలోని కళా సారధి కళాకారుల బృందం తమ ఆటపాటలతో, ప్రదర్శనలతో నీటి పొదుపుపై ప్రజలకు అద్భుతంగా అవగాహన కల్పించారు ఈ అవగాహన కార్యక్రమంలో తోపుచర్ల సర్పంచ్ పర్వతమ్మ, బొమ్మకల్ సర్పంచ్ బొమ్మకంటి కల్పన, ఈసీ బాలు నాయక్, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ మిస్కిన్, టెక్నికల్ అసిస్టెంట్లు యాదగిరి, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంద్రవానిగూడెంలో ఇటుక బట్టీలను తనిఖీ చేసిన డిఎల్పిఓ రాఘవరావు

❑జనవాసాల మధ్య బట్టీలా- అధికారి ఆగ్రహం ❑ కాలుష్యంతో గ్రామస్థుల విలవిల - విచారణ చేపట్టిన అధికారులు



**మాడుగులపల్లి, జూన్ 09(జనంసాక్షి):** మండల పరిధిలోని గంద్రవానిగూడెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇటుక బట్టీలను మంగళవారం డివిజనల్ పంచాయతీ అధికారి ( డి ఎల్ పి ఓ) రాఘవరావు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు గ్రామంలోని సుమారు 150 ఎకరాల వ్యవసాయ భూముల్లో వెలసిన ఈ బట్టీల వల్ల గ్రామస్థులు ఎదుర్కొంటున్న తీవ్ర కాలుష్యం, ఆరోగ్య సమస్యలపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయన ఈ విచారణ జరిపారు ఈ సందర్భంగా గ్రామస్థులు అధికారికి తమ ఆవేదనను తెలియజేశారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీలను నివాస ప్రాంతాలకు కనీసం 3 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించి కేవలం 50 మీటర్ల లోపే నిర్వహిస్తున్నారని డిఎల్పిఓ దృష్టికి తెచ్చారు బట్టీల నుండి ప్రతిరోజూ వెలువడుతున్న దట్టమైన పొగ కారణంగా గ్రామంలోని చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు, కంటిచూపు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, పంట పొలాలు కూడా దెబ్బతింటున్నాయని వారు వాపోయారు గ్రామంలో కాలుష్య తీవ్రతను, జనవాసాలకు బట్టీలు ఎంత దగ్గరగా ఉన్నాయో స్వయంగా పరిశీలించిన డిఎల్పిఓ రాఘవరావు నిబంధనల ఉల్లంఘనపై ఆగ్రహం వ్యక్తం చేశారు గ్రామ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ, ఇష్టారాజ్యంగా బట్టీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ తనిఖీలకు సంబంధించిన పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి, గ్రామస్థుల ఆరోగ్య రక్షణకు తగిన న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గంద్రవానిగూడెం గ్రామ గ్రామ ప్రజలు పాల్గొన్నారు అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీ సర్పంచికి వినతి పత్రం అందించారు.

# నల్లమట్టి రవాణాను అడ్డుకోవాలని ఎమ్మార్వోకు గ్రామస్తుల వినతి

**చింతపల్లి జూన్ 09(జనంసాక్షి)** చింతపల్లి, రంగారెడ్డి జిల్లా చారకొండ మండలం నుంచి నల్గొండ జిల్లా చింతపల్లి మండలానికి అక్రమంగా తరలిస్తున్న నల్లమట్టి టిప్పర్లను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ చింతపల్లి గ్రామస్తులు స్థానిక మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) విజయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అక్రమ నల్లమట్టి రవాణా వల్ల పర్యావరణానికి నష్టం కలగడంతో పాటు గ్రామ సహజ వనరులు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజీ ఎంపీటీసీ ఎల్లంకి వరలక్ష్మి అశోక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల నాయకులు నల్ల శంకర్, ఎర్ర వెంకటయ్య, ఉప్పల యాదయ్య, సిద్దె స్వామి, కడారి సతీష్ యాదవ్, చంద్రశేఖర్, బీజేపీ మండల నాయకులు గజ్జ అభినవ్, మహేందర్, గ్రామ యువకులు, తదితరులు, పాల్గొన్నారు.






# తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట జూన్ 9 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు చేశారు. దర్శనానంతరం బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నట్లు పేర్కొన్నారు.

# కృష్ణయ్య మృతి పార్టీకి తీరంలోటు.. పిఎసిఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి

**కనగల్లు, జూన్ 9 (జనం సాక్షి):** బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మ పల్లి గ్రామవాసి దుబ్బ కృష్ణయ్య మృతి పార్టీకి తీరనిలోటని కనగల్ పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి అన్నారు. సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ కృష్ణయ్య మృతి చెందిన వార్త కుటుంబ సభ్యుల ద్వారా తెలవగా మంగళవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సహదేవ రెడ్డి మాట్లాడుతూ కృష్ణయ్య పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదని అన్నారు. వార్డు సభ్యులుగా, పిఎసిఎస్ డైరెక్టర్గా పదవులను పొంది రైతుల పక్షాన వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వారిని తెలియజేశారు. కృష్ణయ్య కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని పేర్కొన్నారు అనంతరం 10వేల రూపాయల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కనగల్ సొసైటీ సీఈవో రామచంద్రారెడ్డి, సిబ్బంది గోగుశంకర్ మృతిని కుటుంబాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పీ కరీం పాషా, మాజీ వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు ఆయుత గోని యాదయ్య గౌడ్ మాజీ సర్పంచులు కడారి కృష్ణయ్య, సింగం కోటేష్, హారే సి శ్రీను, ఎం గౌరారం ఉపసర్పంచ్ బీరెల్లి నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు కందుల మోహన్, మేకల నరసింహా, దుబ్బ నాగరాజు దుబ్బ సత్యనారాయణ, దుబ్బా దేవేందర్, దుబ్బా నరసింహా, ఆంజనేయులు, బి ఆర్ ఎస్ నాయకులు తాటికొండ యాదయ్య, తాటికొండ గణేష్, చెనగోని నాగరాజు, మాచర్ల కోటేష్, తదితరులున్నారు.

# కేవలం రూ 5 లక్షలు, 15 రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం

○షియార్ వాల్ ఆధునిక సాంకేతికతతో దృఢమైన ఇళ్లు..

○హౌసింగ్ కార్పొరేషన్ వేదాన్ ఇన్ఫో సంయుక్త ఆధ్వర్యంలో నిర్మాణం..



**మణుగూరు,జూన్ 09 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేయడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అత్యంత ఆధునిక సియాల్ వాల్ టెక్నాలజీతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తోంది. హౌసింగ్ కార్పొరేషన్ వేదాన్ ఇన్ఫో ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో రెండు వారాల్లో ఇల్లు నిర్మించి ఇస్తోంది. ఇటుకలు ఇసుక సిమెంట్ అసలు మేస్త్రీ లేకుండానే కేవలం 15 రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తోంది. సాధారణంగా ఒక ఇల్లు నిర్మించాలంటే 90 రోజుల సమయం పడుతుంది. ఈ టెక్నాలజీతో కేవలం 12 నుంచి 15 రోజుల్లో పూర్తి చేస్తుంది. అదికాక లబ్ధిదారులకు ఇచ్చే సబ్సిడీ రూపాయలు ఐదు లక్షలు సరిపడక అదనంగా రెండు నుంచి మూడు లక్షలు లబ్ధిదారులకు ఖర్చు అవుతుంది.దీంతో సమయం ఎక్కువే డబ్బు ఎక్కువే అవుతుంది. ఈ టెక్నాలజీ ఉపయోగించి నిర్మించటం వల్ల ఎలాంటి పగుళ్లు లీకేజీలు భూకంపాలకు కదలటం లాంటి సమస్యలు లేకుండా దాదాపు 50 సంవత్సరాలు పాటు చెక్కుచెదరకుండా ఉంటుంది.

**ఎలాంటి మెటీరియల్ వాడుతారు:**
ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడానికి ప్రభుత్వం కేటాయించిన 400 చదరపు గజాల్లో ఒక బెడ్ రూమ్, వంటగది ,బాత్రూం, టాయిలెట్స్ నిర్మించాలి. ఈ టెక్నాలల్లో ఉపయోగించే షియార్ వాల్ సాంకేతికతతో నిర్మించే ఇళ్లల్లో ప్రధానంగా 8 ఎంఎం 10 ఎంఎం స్టీల్ రాడ్స్ ,సెల్ఫ్ కాంపోక్టింగ్ కాంక్రీట్, అల్యూమినియం స్టీల్ ప్యానెల్స్, అల్యూమినియం ఫార్మా వర్క్ ప్యానెల్ (షెటరింగ్) ఉపయోగిస్తారు. ఇంటి డిజైన్ ప్రకారం పునాది నుంచి ఇంటి గోడలు స్లాబ్ వరకు ఒకే చట్టంగా నిర్మిస్తారు. రెడీమేడ్ తలుపులు, కిటికీలు, ఎలక్ట్రికల్స్, ప్లంబింగ్, నీటి పైపులు ముందుగానే ప్యానల్లో మధ్యలో అమర్చుతారు. ప్లాస్టింగ్ అవసరం ఉండదు కాబట్టి నేరుగా వాల్ పుట్టి పెట్టి పెయింటింగ్ వేసుకోవచ్చు.

**ఎక్కడ నిర్మించారు:**
తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, కామారెడ్డి ,సంగారెడ్డి ,మెదక్, ఆసిఫాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలో సుమారు 150 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారు. మొదట ఆసిఫాబాద్ జిల్లా కొరారి గ్రామంలో తొలి విడత కింద ఆదివాసీల కోసం ఈ టెక్నాలజీతో ఇందిరమ్మ ఇళ్ల ను నిర్మించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశం చేయడం విశేషం. మారుమూల గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు లేక లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోలేక మధ్యలోనే వదిలి వేయడంతో ఈ టెక్నాలజీని ఉపయోగించి ఏజెన్సీ ప్రాంతాలలో కేవలం 15 రోజుల్లో ఇల్లు నిర్మించి ఇస్తోంది.
మేస్త్రి లేకుండా ఆరుగురు కార్మికుల తో మొదట ఐదు రోజులు పునాది వేస్తారు. తర్వాతి ఆరు రోజుల్లో అల్యూమినియం ప్యానెల్ ద్వారా గోడలు స్లాబ్ వేస్తారు. ఆ తర్వాత నాలుగు రోజుల్లో తలుపులు కిటికీలు పెయింటింగ్ పిన్సింగ్ వర్క్ పూర్తి చేస్తారు. ఇంటి ముగ్గు పోసి ఇస్తే కేవలం రూ 5 లక్షల తో 15 రోజుల్లో ఇల్లు పూర్తి చేసి ఇస్తారు. ఇసుక ఇటుకలు సిమెంటు కూలీలు ఎలాంటి సమస్య లేకుండా 15 రోజుల్లో గృహప్రవేశం...



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుకి మంత్రి సన్మానం

**కల్లూరు జూన్ 09(జనంసాక్షి)**
కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఇటీవల టిపిసిసి ద్వారా నియమితులై పదవి బాధ్యతలు చేపట్టిన పోట్రూ అర్జున్ రావు ను రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ తో పాటు కలిసిన సందర్భంగా శుభాకాంక్షలు చెప్పి సన్మానించారు. మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ధరావత్ రవికుమార్, వార్డ్ కౌన్సిలర్ పెద్దబోయిన లక్ష్మి నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం అందించిన యువనేత వేజండ్ల సాయికుమార్



**ఎర్రుపాలెం,జూన్ 09 (జనంసాక్షి):**
జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ ఏపీలో తిరుమల తిరుపతి దేవస్థానం నకు రూ.10,00,116/- ల విరాళాన్ని మంగళవారం అందించారు. ఈ మేరకు విరాళం డిమాండ్ డ్రాఫ్ట్ ను తిరుమలలోని డిప్యూటీ ఎక్స్ క్యూటివ్ అధికారి సిహెచ్ వెంకయ్య చౌదరి కి మంగళవారం ఆయన అందజేశారు. అతి చిన్న వయస్సులో పెద్ద మొత్తంలో శ్రీవారికి విరాళం అందించడం పట్ల సాయి కుమార్ ను ఆయన అభినందించారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన రాజకీయనాయకులు పలువురికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు, తిరుమల పురోగతికి సహకరించిన వారి భవిష్యత్తుకు శ్రీవారి ఆశీస్సులు తప్పనిసరిగా ఉంటాయన్నారు. తిరుమలకు రూ.10 లక్షలు ఆపైన విరాళం అందించిన దాతలకు సంవత్సరానికి 3 సార్లు ప్రత్యేక దర్శనానికి అవకాశం ఉంటుందని, శ్రీవారి శీఘ్ర దర్శనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా సాయి కుమార్ కు ఆయన శ్రీవారి ప్రత్యేక ప్రసాదంతో పాటు శేష వస్త్రాలను బహూకరించారు.



## మైనర్ బాలికపై జరిగిన దాడి ఘటనలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన తుపాకుల యలగొండ స్వామి

**ఖమ్మం , జూన్ 09 (జనం సాక్షి)**
ఖమ్మం పట్టణం లో మైనర్ రజక బాలికపై జరిగిన దాడి ఘటనపై వెంటనే స్పందించిన రజక సంఘ రాష్ట్ర నాయకులు తుపాకుల యలగొండ స్వామి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి కేసు వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు వెల్లడించినట్లు తెలిపారు.అనంతరం బాధిత బాలికను పరామర్శించిన యలగొండ స్వామి, ఆమెకు మెరుగైన వైద్యం అందేలా చైల్డ్ వెల్ఫేర్ అధికారులతో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చించారు. అవసరమైతే ఉన్నత వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే తనవంతు సహాయంగా బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా తుపాకుల యలగొండ స్వామి మాట్లాడుతూ," మైనర్ బాలికపై జరిగిన ఈ ఘటన ఎంతో బాధాకరం. ఇలాంటి సంఘటనలను సమాజం తీవ్రంగా ఖండించాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. ప్రభుత్వం, పోలీసు శాఖ ఈ కేసును వేగవంతంగా విచారించి, చట్టప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత బాలికకు అత్యుత్తమ వైద్యం అందేలా అన్ని విధాలుగా సహకరిస్తాం. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి రజక సంఘం అండగా నిలుస్తుంది," అని అన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో రజక సంఘ జిల్లా నాయకులు కణతాల నరసింహారావు, వట్టికోట దర్గయ్య, తంగెళ్లపల్లి శ్రీనివాస్, గోనెల శివప్రసాద్, బాతారాజు కనకయ్య, పగిడిపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 400 కేజీల బరువు ఎత్తి దేశంలోనే 3వ స్థానం కొత్తగూడెం యువకుడి ఘనత!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం టౌన్ జనంసాక్షి.**
అఖిల భారత పోలీస్ వెయిట్‌లిఫ్టింగ్ క్లస్టర్ 2026-27 పోటీలలో పవర్ లిఫ్టింగ్ 59 కేజీల విభాగంలో మొత్తం 400 కేజీల బరువు ఎత్తి కాంస్య పతకం సాధించిన వంశీని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అథ్లెటిక్స్ క్రీడాకారులు శాలువాతో సత్కరించి అభినందించారు. హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లోని మధుబన్ పోలీస్ అకాడమిలో నిర్వహించిన 3వ అఖిల భారత పోలీస్ వెయిట్‌లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలలో వంశీ ఈ ఘనత సాధించారు.ఈ సందర్భంగా అథ్లెటిక్స్ కోచ్ మల్లికార్జున్ రావు, సుష్మ భాయ్ మాట్లాడుతూ వంశీ సాధించిన విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొని వంశీకి శుభాకాంక్షలు తెలిపారు.



## ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన డోజర్ - కుమారుడు మృతి.. - తండ్రికి గాయాలు..

**బూర్గంపహాడ్ జూన్ 09 (జనంసాక్షి)**
ద్విచక్రవాహనాన్ని డోజర్ ఢీకొనగా కుమారుడు మృతిచెందగా తండ్రికి గాయాలైన ఘటన మండల పరిధిలోని సారపాక చందు బజార్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పాత సారపాకకు చెందిన చెలికాని ప్రవీణ్, గణేష్ లు తండ్రీకొడుకులు చందు బజార్లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళు తుండగా మోతే పట్టీనగర్ వైపు నుంచి వస్తున్న డోజం ̄(బుల్) ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చెలికాని గణేష్(15) అక్కడికక్కడే మృతిచెందగా తండ్రి ప్రవీణ్ కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు. మృతుడి బాబాయ్ చెలికాని లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# అభివృద్ధి, అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం

**మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు అవాస్తవం..**

**మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..**

**కోదాడ(జనంసాక్షి):** కోదాడ నియోజకవర్గం లో అవినీతి జరుగు తుందంటూ మాజీ ఎమ్మెల్యే బొల్లంచేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం పరిపాలనలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నియోజకవర్గప్రజలు అందరికీ తెలుసునన్నారు. గంజాయి,ఇసుక,మట్టికి గుడిబండ షాడో ఎమ్మెల్యే తో టోకెన్లు పెట్టించి మరి ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేసిన సంగతి నిజం కాద? అని ప్రశ్నించారు. ఆఖరికి దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసిన నువ్వు నీతులు మాట్లాడడం సరికాదన్నారు. వేల కోట్ల నిధులు తీసుకువస్తూ ఎక్కడ కూడా అవినీతికి ఆస్కారం లేకుండా రెండు నియోజకవర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న తమ నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై మరొకసారి నిరాధారమైన



ఆరోపణలుచేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్,ఎడవల్లి బాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, తూనం కృష్ణ, ఎలమందల నరసయ్య, పాశం శ్రీను, సైది బాబు, పిల్లుట్ల శ్రీను, బాగ్దాద్, పిడతల శ్రీనుగంధం యాదగిరి, చింతా బాబు, పాలూరి సత్యనారాయణ, ఉప్ప గండ్ల శ్రీను,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బి అర్ అంబేద్కర్ జాతీయ అవార్డు కు బొట్ల రాజేశ్వర్ ఎంపిక

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి,జూన్ 9(జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని జలాల్పురం గ్రామ లైన్మెన్ గా పనిచేస్తున్న బొట్ల రాజేశ్వర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2026 సంవత్సరమునకు ఎంపికె_నట్టు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ బొట్ల రాజేశ్వర్ ఒక ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మరియు ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు హక్కుల సాధనలో భాగంగా ముందుండి అనేక కార్యక్రమాలు చేపట్టిన సందర్భంలో జూలై 12 తేదీన హైదరాబాదులో అవార్డు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు గ్రామానికి చెందిన తనకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని




అన్నారు ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీగా ఉన్న బొట్ల రాజేశ్వర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలో ఉన్న సాహిత్యాన్ని, వారి సమస్యలు పరిష్కరించడంలో ముందుకు తీసుకుపోతున్నందుకు గాను ఈ అవార్డు కు తనను రావడం చాలా సంతోషం ఉందని తెలిపారు. తమతో పని చేస్తున్న తోటి ఉద్యోగి బొట్ల రాజశేఖర్ కు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడం పట్ల యాదాద్రి భువన గిరి జిల్లా ఉద్యోగస్తులు సామాజిక కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు అధికారులు అనధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ ఐ ఆర్ బీఎల్ఎలదే కీలక పాత్ర

- ఇంటింటి సర్వే పారదర్శకంగా ఉండేటట్టు చూసుకోవాలి
- అర్హులైన ఓటర్లు ఎవరూ జాబితా నుంచి తప్పి పోకుండా చూసుకోవాలి..
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూన్ 09(జనం సాక్షి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహణలో బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎస్ఏ) పాత్ర అత్యంత కీలకమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో నియోజకవర్గ పరిధిలోని 326 బూత్ లకు సంబంధించిన బీఎల్ఎలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)పై ప్రత్యేక శిక్షణ కార్య క్రమం నిర్వహించారు.ఓటర్ల నమోదు, అభ్యంతరాలు, సవరణ దరఖాస్తుల సమర్పణ విధివిధానాలపై అవగాహన కల్పించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ సానుభూతి ఓట్లను తొలగించే కుట్ర చేస్తుందని అన్నారు.ప్రతి పది బుత్ లకు ఒక ఇన్చార్జిగా ఉంటారని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎవరైనా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా



జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి చేరుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు సమర్పించడంలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంటు సర్ ఇంచార్జ్ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ , అసెంబ్లీ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి , రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ గుంజ రేణుక నారాయణ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ దవాఖానాలలో

# ప్రజలకు సరియైన వైద్య సేవలు అందాలి

**సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు , కోలిశెట్టి యాదగిరిరావు**



**తుంగతుర్తి జూన్ 9 (జనంసాక్షి)** ప్రభుత్వ దవాఖానాలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అవించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు, మంగళవారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వ దవాఖానాలలో పేదలకు వైద్యం అందాలి కార్పొరేట్ వైద్యం కాదు ప్రజలకు అన్ని రకాల వైద్యం అందే విధంగా ప్రభుత్వ దవాఖానాలు ఉపయోగపడాలని కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి మండలం లోని ప్రభుత్వ దవాఖానాలో సిపిఎం పార్టీ నాయకులు వైద్యశాలను పరిశీలించారు ఈ మేరకు ప్రజలకు సరైన వైద్యం అందుతుందా లేదా సిబ్బంది ఉన్నారా లేదా అనే విషయంలో తెలుసుకొని మాట్లాడారు , ప్రభుత్వ దవాఖానాలు ప్రజలకు రక్షణగా ఉండాలి పేద మధ్యతరగతి ప్రజలు వైద్యానికి కార్పొరేటు వైద్యశాలలో డబ్బులు కట్టలేక ఆర్థికంగా భౌతికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల కు సంబంధించిన వైద్యులను నియమించాలని అన్ని రకాల మందులు దవాఖాలలో ఉండాలని ఆయన కోరారు . తుంగతుర్తి ప్రభుత్వ వైద్యశాలలో నియోజకవర్గ కేంద్రంగా ఉన్న 26 మంది స్టాఫ్ నర్స్ ఉండేదానికి కేవలం కొద్దిమంది మాత్రమే సిబ్బంది ఉండటం వల్ల ప్రజలకు తగిన వైద్యం అందలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ ప్రజల రక్షణ కోసం ప్రభుత్వ దవాఖానాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి నిరంతరం వైద్యులు అందుబాటులో ఉండే విధంగా అధికారులు దృష్టి పెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు మండల కమిటీ సభ్యులు వల్ల సుదర్శన్ ఉప్పుల సోమయ్య జాజుగాల్ల ముత్తయ్య గడ్డం ఎల్లయ్య మడిపేది యాదగిరి కందుకూరి చంద్రయ్య మరియు వైద్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




# మెదడులో అరుదైన కొలాయిడ్ సిస్టును విజయవంతంగా తొలగించిన మలక్ పేట యశోద వైద్యులు

**తుంగతుర్తి, జూన్ 9,(జనంసాక్షి)** మెదడులో అత్యంత అరుదుగా కనిపించే కొలాయిడ్ సిస్టు తో బాధపడుతున్న మద్దిరాల మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన అంకటి విజయ (46) కు మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్యులు అత్యాధునిక ఎండోస్కోపిక్ శస్త్రచికిత్స నిర్వహించి కొత్త జీవితం ప్రసాదించారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో మలక్ పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బోట్ల, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మెదడు మధ్య భాగంలో ఏర్పడిన ఈ సిస్టు కారణంగా సెరెబ్రో స్పైనల్ ఫ్లూయిడ్ ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, తీవ్రమైన తలనొప్పి, వాంతులు, తల తిరగడం వంటి సమస్యలు తలెత్తినట్లు వైద్యులు తెలిపారు. సదరు మహిళ కొంతకాలంగా తీవ్ర తలనొప్పితో బాధపడుతుండగా వైద్య పరీక్షల్లో మెదడులో కొలాయిడ్ సిస్టు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అనంతరం న్యూరో సర్జరీ నిపుణుల బృందం ఎండోస్కోపిక్ విధానంలో శస్త్రచికిత్స చేసి సిస్టును పూర్తిగా తొలగించినట్లు తెలిపారు.ఈ ప్రక్రియతో మెదడులోని ద్రవ ప్రవాహం సాధారణ స్థితికి చేరిందని వైద్యులు వెల్లడించారు.కొలాయిడ్ సిస్టులు అరుదుగా కనిపించినప్పటికీ, చికిత్స ఆలస్యమైతే ప్రాణాపాయం కలిగించే అవకాశముంటుందన్నారు. తలనొప్పి, చూపు మందగించడం, జ్ఞాపకశక్తి సమస్యలు, నడకలో అసమతుల్యత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణులను సంప్రదించాలని సూచించారు.రోగి ప్రస్తుతం పూర్తిగా కోలుకుని సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నట్లు యశోద ఆసుపత్రి వైద్య బృందం తెలిపారు. యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రపంచ స్థాయిలో న్యూరో మరియు న్యూరో సర్జరీ సేవలను అత్యాధునిక సదుపాయాలతో అందిస్తున్నామని తెలిపారు. క్లిష్టమైన నాడీ సంబంధిత వ్యాధులకు కూడా సురక్షితమైన, సమర్థవంతమైన వైద్యం అందించడంలో తమ ఆసుపత్రి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# మహిళా సాధికారత దిశగా ముందడుగు

### సూర్యాపేట జిల్లాకు 23 ఆర్టీసీ బస్సుల పంపిణీ: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
మహిళా అభ్యున్నతి, ఆర్థిక సాధికారత ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకం సరికొత్త మైలురాయిని అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్టీసీ బస్సులను పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 553 బస్సులను కేటాయించగా, సూర్యాపేట జిల్లాకు 23 బస్సులను ప్రభుత్వం పంపిణీ చేసింది. ?స్వయం సహాయక సంఘాల మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బస్సుల నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్యలకు అప్పగిస్తుంది. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ. 828 లక్షలను మంజూరు చేసింది. ప్రతి మండల సమాఖ్యకు రూ. 36 లక్షల చొప్పున నిధులను కేటాయించారు. ఈ బస్సుల నిర్వహణ ద్వారా ప్రతి మండల సమాఖ్యకు నెలకు రూ. 69468 ఆదాయం సమకూరనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాలకు నేరుగా రవాణా రంగంలో భాగస్వామ్యం కల్పించడంపై జిల్లా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్సుల? పథకం మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నల్లగొండలో దారుణ హత్య..

### ఉదయమే ఉలిక్కిపడ్డ నల్లగొండ నగరం





**నల్లగొండ ప్రతినిధి, జూన్ 9,(జనం సాక్షి):**
నల్లగొండ పట్టణంలో మరో దారుణ హత్య కలకలం రేపింది. గొల్లగూడా పెద్దబండ ప్రాంతంలోని సత్యనారాయణ కాలనీకి చెందిన బోతు సాయి అనే యువకుడు హత్యకు గురయ్యాడు. హ్యాపీ హోమ్స్ ఎదురుగా ఉన్న ఓ వెంచర్‌లో సాయి మృతదేహం లభ్యమైంది. గుర్తుతెలియని దుండగులు బండరాళ్లతో అత్యంత దారుణంగా దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. దాడి తీవ్రతకు మెదడు బయటకు వచ్చేంతగా గాయాలు చేసినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే టూ టౌన్ సీఐ, శాలి గౌరారం ఇంచార్జి సిఐ రాఘవరావు, తిప్పర్తి ఎస్ఐ శంకర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్య జరిగినట్లు నిర్ధారించిన పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆధారాల సేకరణ చేపట్టారు. సంఘటన స్థలానికి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శాలి గౌరారం ఇంచార్జి సీఐ రాఘవ రావు, తిప్పర్తి ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ హత్య కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని వెల్లడించారు. హత్యకు గల కారణాలు ఏమిటి? వ్యక్తిగత విభేదాలా? లేక మరేదైనా కారణమా? అనే కోణాల్లో పోలీసులు లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు.

## రెండు బైక్ లు డీకొని ముగ్గురు మృతి









**జనంసాక్షి, మిర్యాలగూడ :**
రెండు బైక్ లు ఎదురెదురు గా డీకొని ముగ్గురు మృతి చెందిన ఘటన దామర చర్ల లో చోటు చేసుకున్నది. దామరచర్ల ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల లారి యార్డ్ వద్ద దామరచర్ల మండలం వాడపల్లి కి చెందిన బత్తుల ధనుంజయ రావు, నరసింహరావు లు, దాచేపల్లి మండలం నారాయణ పురం గ్రామానికి చెందిన డెక్క వెంకటేష్ లు రెండు బైక్ ల పై అతివేగంగా ఎదురెదురు గా డీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదం లో ముగ్గురికి తీవ్రమైన గాయాలు కాగా, ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృత దేహాలను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలించి కేసునమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు.

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటనను

## జయప్రదం చేయండి

### సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి



**మాడుగులపల్లి, జూన్ 09(జనం సాక్షి):**
మాడుగులపల్లి మండలం చెరువుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం, సమభావన సంఘం భవనాల ప్రారంభోత్సవానికి వస్తున్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఘన స్వాగతం పలకాలని చెరువుపల్లి సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో భాగంగా నిర్మించిన ఈ నూతన భవనాలను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి, మంత్రి కి ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కార్పొరేట్ శక్తులకే వర్గాలకే మేలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

హుజూర్ నగర్, (జనంసాక్షి): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నేళ్లు పరిపాలించిన కార్పొరేట్ శక్తులకే మేలు జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ లో నేడు జరిగే కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో పేద ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం అధికారంలో ఉండేందుకు సామాన్య ప్రజలా మద్దతు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, ఇందిరాల వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, జడ వెంకన్న, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.



### నూతన విద్యుత్ సదుపాయాల ప్రారంభోత్సవం ఉప ముఖ్యమంత్రికి ఘన సన్మానం చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి రవికుమార్






**భువనగిరి, జూన్ 09 (జనంసాక్షి)**
ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సేవలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాల విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క అన్నారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో యాదాద్రి-భువనగిరి జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధితో వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### గోవును జాతీయ జంతువుగా

## ప్రకటించాలి

### ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

**చింతపల్లి జూన్ 09(జనంసాక్షి)**
గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గో ఆరాధన ఉద్యమం ఆధ్వర్యంలో మంగళవారం చింతపల్లి తహసిల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఉద్యమ రాష్ట్ర ప్రభారి రాధే స్వామి జీ (ఉత్తరప్రదేశ్) నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గోవు పరిరక్షణకు ప్రాధాన్యం కల్పిస్తూ జాతీయ జంతువుగా గుర్తింపు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు శివర్ల రమేష్ యాదవ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, దేవరకొండ నగర సహ కార్యవాహ్ ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు శ్రీను, బొడ్డు మహేష్, గజ్జె అభినవ్, కొప్పుల మహేష్, కదారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.